ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 31-10-2026 | సంపుటి - 31 | సంచిక - 157 | రూ : 4 | పేజీలు: 8

TELANGANA RISING
CURE - PURE - RARE

కలిసి ఎదుగుదాం



INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 ఈసారి మరింత భారీ స్థాయిలో నిర్వహించబడుతోంది. ఈ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు ఒకే వేదిక పైకి రానున్నారు.

ఈ సమ్మిట్ రక్ష ఎక్స్‌పో (Raksha Expo), క్లైమేట్ చేంజ్ కాన్క్లేవ్ ఇండియాజాయ్ (IndiaJoy), స్టార్టప్ షోకేస్, ప్రొడక్ట్ ఎగ్జిబిషన్లు, పాలసీ కాన్క్లేవ్, ఫైర్‌సైడ్ సెషన్లు మరియు తెలంగాణ సంస్కృతి, వారసత్వం మరియు వంటకాలకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెస్తుంది.

RAKSHA EXPO 2026

CLIMATE CHANGE CONCLAVE

indiajoy 2026

START UP SHOWCASE

Product Exhibitions


Policy Conclave

Fireside Sessions

Telangana Culture, Heritage and Food

invest.telangana.gov.in

జారీ చేసినవారు: సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.



ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక


PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 31-10-2026 | సంపుటి - 31 | సంచిక - 157 | రూ : 4 | పేజీలు: 8

ఆ సీఎంలకంటే

మెరుగ్గా పని చేస్తున్నా

- పశ్చిమగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తుపాను బాధితులను ఆదుకుంటామని, పంటల బీమాతో ధీమా కల్పిస్తామని హామీ
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ.4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



2లో

- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదల



ఎన్నాళ్లో వేచిన 'వర్షం'..!

- తడిసి ముద్దయిన రాజధాని
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో 11.1 సెం.మీ.
- పలు జిల్లాల్లోనూ వర్షాలు
- నవంబరు 3 వరకు ఓ మోస్తరు వానలు

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వేడిమికి అల్లాడుతున్న వేళ.. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురి సిన వర్షాలు వాతావరణాన్ని చల్లబరిచాయి. ప్రధానంగా హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపు నెలన్నర రోజులుగా వర్షాల్లేక.. ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇలాంటి తరుణంలో వర్షాలు పడటంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరలో 11.1 సెం.మీ. వర్షం కురిసింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండల్లో 8.9 సెం.మీ. చొప్పున, బీబీ నగర్‌లో 8.3, బహదూర్‌పుర, జూపార్క్ ప్రాంతాల్లో 8.2 చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఎల్లంకిలో 7.4, మాదాపూర్, శేరిలింగంపల్లిలలో 7.3 చొప్పున, నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో 6.9, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో 6.8, హైదరాబాద్ తరువాయి 2లో



విక్రాంత్‌పై రఫేల్ గర్జన.. 2లో


సరికొత్త చరిత్ర లిఖించిన నేవీ

- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తొలిసారి ల్యాండ్ అయిన రఫేల్ మెరైన్ ఫైటర్ జెట్
- తొలి ప్రయత్నంలోనే విజయవంతంగా ఈ కీలక పరీక్ష పూర్తి
- భారత నౌకాదళంలో రఫేల్ విమానాల చేరికలో ఇది ఒక మైలురాయి
- గత ఏడాదే ఫ్రాన్స్‌తో రూ.63,000 కోట్లతో 26 విమానాల ఒప్పందం
- భారత్‌లోనే విడిభాగాల తయారీ, నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు ఒప్పందం

హెలికాప్టర్ ప్రమాదం

ఆరుగురు ప్రయాణికులు మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత



2లో

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు

విశాఖపట్నం పేరు నామకరణం

- భోగాపురం ఎయిర్‌పోర్ట్ నగరం పేరు విశాఖపట్నంగా మార్పు
- నవంబర్ 21 నుంచి ఈ నిర్ణయం అమలు
- ప్రయాణికుల గందరగోళాన్ని నివారించడమే లక్ష్యం
- VTZ కోడ్ యథాతథం, మారేది నగరం పేరే
- అంతర్జాతీయ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్



అధికారిక ప్రకటన

విశాఖపట్నం రీజియన్‌కు సేవలందించే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంపై ప్రయాణికుల్లో కొంత గందరగోళం కొనసాగుతోంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన ఈ కొత్త విమానాశ్రయం, గత ఆగస్టు 17వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించింది. అయితే, దీనికి కేటాయించిన IATA కోడ్, ప్రదేశం తరువాయి 2లో



నవంబర్ 30కి... 2లో

ఏపీ, తెలంగాణ తుది ఓటర్ల లిస్ట్ వాయిదా

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
- తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు

విశాఖ పోర్టులో

అగ్నిప్రమాదం...

- నిర్మాణంలో ఉన్న కన్వేయర్ బెల్ట్‌కు అంటుకున్న మంటలు
- వెల్డింగ్ పనుల వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

విశాఖ పోర్టు ట్రస్ట్ పరిధిలో ఈ మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సీ హార్స్ జంక్షన్ సమీపంలో ఉన్న జేఎం భక్షి కంపెనీ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఓ కన్వేయర్ బెల్ట్‌కు తరువాయి 2లో





పేదరికంపై భారత్ గెలుపు.. 6లో

ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

- 12 ఏళ్లలో 496 మిలియన్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి
- తీవ్ర పేదరికం 27.1% నుంచి 2.6 శాతానికి పడిపోయిందన్న ప్రపంచ బ్యాంకు
- గ్రామీణ మహిళల ఉపాధి పెరగడం ప్రధాన కారణమని విశ్లేషణ
- ఆదాయ అసమానతలు, గ్రామీణ పేదరికం ఇప్పటికీ సవాల్‌గా ఉన్నాయని స్పష్టీకరణ
- వ్యవసాయేతర రంగాల్లో నాణ్యమైన ఉద్యోగాలే భవిష్యత్ మార్గమని సూచన

ఎన్నాళ్లో వేచిన 'వర్షం'..!

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వేడిమికి అల్లాడుతున్న వేళ.. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలు వాతావరణాన్ని చల్లబరిచాయి. ప్రధానంగా హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపు నెలన్నర రోజులుగా వర్షాల్లేక.. ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇలాంటి తరుణంలో వర్షాలు పడటంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరలో 11.1 సెం.మీ. వర్షం కురిసింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండల్లో 8.9 సెం.మీ. చొప్పున, బీబీ నగర్‌లో 8.3, బహదూర్‌పుర, జూపార్క్ ప్రాంతాల్లో 8.2 చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఎల్లంకిలో 7.4, మాదాపూర్, శేరిలింగంపల్లిలలో 7.3 చొప్పున, నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో 6.9, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో 6.8, హైదరాబాద్ జిల్లా షేక్‌పేటలో 6.6 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

ఏరుల్లా రహదారులు..

హైదరాబాద్‌లో భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా రహదారులు ఏరుల్లా మారాయి. మాదాపూర్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, చార్మినార్, ఆసిఫ్‌నగర్, మేడిపల్లి, నాంపల్లి, ఫుట్‌కేసర్, బహదూర్‌పుర, ఉప్పల్, కాప్రా, ఇబ్రహీంపట్నం, సరూర్‌నగర్, జూపార్క్ తదితర ప్రాంతాల్లో కుండపోత కురిసింది. ప్రధాన రహదారుల్లో మోకాలి లోతు వరద ప్రవాహించింది. ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడ్డారు. పలుచోట్ల పార్కింగ్ చేసిన వాహనాలు కొట్టుకుపోయాయి. ఐటీ కారిడార్‌ను వాన ముంచెత్తింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైటెక్‌సిటీ సమీపంలో ఫుడ్ డెలివరీ బాయ్ ఘంటసాల అర్జున్‌కుమార్ విఠల్‌రావునగర్ నుంచి నెక్టార్ గార్డెన్ వైపు బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు వరద నాలాలో చిక్కుకున్నారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సంయుక్తంగా ఆయనను రక్షించినట్లు మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాదాపూర్‌లో పర్యటించి రోడ్లపై వరద నీటి దారి మళ్లింపు పనులను పరిశీలించారు. భారీ వర్షం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ.. కరవు పరిస్థితుల్లో వచ్చిన వానతో నగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

నేటి నుంచి పలు జిల్లాల్లో వానలు..!

ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను వెళ్లిపోయినప్పటికీ దానికి సంబంధించిన అవశేషంతో ఏర్పడిన అల్పపీడన ప్రాంతం ఛత్తీస్‌గఢ్ నుంచి తూర్పు మధ్యప్రదేశ్ వరకు కొనసాగుతోంది. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశాలున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శని, ఆది, సోమ, మంగళ వారాల్లో (నవంబరు 3 వరకు) ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

హెలికాప్టర్ ప్రమాదం
ఆరుగురు ప్రయాణికులు మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్త్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (SDRF), ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

*** రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు**

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

విశాఖ పోర్టులో అగ్నిప్రమాదం

విశాఖ పోర్టు ట్రస్ట్ పరిధిలో ఈ మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సీ హార్స్ జంక్షన్ సమీపంలో ఉన్న జేఎం భక్షి కంపెనీ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఓ కన్వేయర్ బెల్ట్‌కు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో పోర్టు సిబ్బంది, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో కన్వేయర్ బెల్ట్‌పై ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగసిపడటంతో పాటు, దట్టమైన నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. సమాచారం అందుకున్న వెంటనే విశాఖ పోర్టు ట్రస్ట్ అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కన్వేయర్ బెల్ట్ వద్ద జరుగుతున్న వెల్డింగ్ పనుల కారణంగా చెలరేగిన నిప్పురవ్వలే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై పోర్టు అధికారులు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవంబర్ 30కి ఏపీ, తెలంగాణ తుది ఓటర్ల లిస్ట్ వాయిదా

రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది. సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.

గణాంకాల వివరాలు

ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల (ASDD) కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు. అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.

ఆ సీఎంలకంటే మెరుగ్గా పని చేస్తున్నా

ఢిల్లీ: గతంలో సీఎంలుగా పనిచేసిన ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్‌లు ప్రవేశపెట్టిన పథకాలు, ప్రాజెక్టులను కొనసాగిస్తూనే వాటికి అదనంగా కొత్తవి అమలు చేస్తున్నఘనత తనకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రతి పథకాన్ని గతంలోకంటే నాణ్యంగా, అవినీతి రహితంగా కొనసాగిస్తున్నామన్నారు. జలవనరుల పరంగా రాష్ట్రానికి ఏదైనా అన్యాయం జరిగి ఉంటే... 1995 నుంచి దాదాపు 30 ఏళ్లపాటు వివిధ హోదాల్లో అధికారంలో కొనసాగిన కేసీఆర్‌దే తప్పితే తొలిసారి సీఎం అయిన తనది కాదన్నారు. తనకు అధికార అనుభవం లేకపోయినా అపరిపక్వతతో మాత్రం నిర్ణయాలు తీసుకోవడంలేదన్నారు. తనకు రాజకీయ భేషజాలు లేవని, ఎన్‌డీఎస్‌ఏ చెప్పినట్లుగానే కాళేశ్వరాన్ని పునరుద్ధరిస్తామని ప్రకటించారు. కృష్ణాలో 500 టీఎంసీలు, గోదావరిలో 1,000 టీఎంసీలు వాడుకోవడానికి ఏపీ ప్రభుత్వం ఎన్ఓసీ ఇస్తే గోదావరికావేరి అనుసంధానానికి అభ్యంతరం చెప్పబోనని స్పష్టంచేశారు. శుక్రవారం మధ్యాహ్నం దిల్లీలోని తన నివాసంలో సుమారు రెండు గంటలపాటు విలేకరులతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

వారికంటే ఎక్కువే అమలు చేస్తున్నా

నేను అధికారంలో వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు అందుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రయోజనం పొందిన చాలామంది నిశ్శబ్దంగా ఉంటే ఇంకా రావాల్సిన కొందరు మాత్రమే గట్టిగా అరుస్తున్నారు. మేం రూ.20,600 కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఎవరూ బయటికి చెప్పడంలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆర్టీసీకి ప్రతినెలా రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం. హామీ ఇచ్చిన 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో 2.20 లక్షల ఇళ్లు 100% పూర్తిచేశాం. ఇప్పటివరకు సీఎంలుగా పనిచేసిన ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కేసీఆర్‌లు ఒక ఎత్తైతే నేనొక్కడే ఒక ఎత్తు అన్నట్లుగా పనిచేస్తున్నా. ఎన్టీఆర్ రూ.2కిలోబియ్యం ఇస్తే మేం సన్నబియ్యం ఇస్తున్నాం. చంద్రబాబు చేసిన అభివృద్ధికంటే పెద్దపనులు చేస్తున్నాం. రాజశేఖరరెడ్డి తెచ్చిన ఉచిత కరెంటును కొనసాగిస్తూనే 50 లక్షల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తున్నాం. కేసీఆర్ రైతుభరోసా కింద రూ.10వేలు ఇస్తే మేం రూ.12వేలకు పెంచాం. కేసీఆర్ చేసిన స్కాంలు తప్పితే ఇంకే పథకాలూ ఆపలేదు. పింఛన్లు పెంచకపోయినా ఉన్న వాటిని కొనసాగిస్తున్నాం. 75 వేల ఉద్యోగాలు భర్తీచేసిన చరిత్ర గతంలో ఏ ప్రభుత్వానికీ లేదు. విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ ఛార్జీలను 200% పెంచాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కులగణన చేపట్టిన ఘనత నాదే.

కేంద్రం చేతుల్లోనే మెట్రో రైలు భవిత

హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం ఆమోదం తెలపకుండా, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం రాకుండా కేటీఆర్, కిషన్‌రెడ్డిలే అడ్డుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ కలవని అశ్వినీవైష్ణవ్‌ను... కేటీఆర్ ఇప్పుడు కలుస్తూ అడ్డుపుల్ల వేస్తున్నారు. దానివల్లే బుల్లెట్ రైల్ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌ను కేంద్రం ఇటూఅటూ మార్చే పేరుతో జాప్యం చేస్తోంది. కేంద్రం ఏ ప్రతిపాదన చేస్తే దాని ప్రకారం మెట్రోరైల్ ప్రాజెక్టు చేపట్టడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఫలానా విధంగా కొనసాగించాలని లిఖితపూర్వకంగా చెబితే దాని ప్రకారమే ముందుకెళతాం. కేంద్రం చెప్పడంతోనే మేం ఎల్‌అండ్‌టీ ప్రాజెక్టును టేకోవర్ చేశాం. ఎల్‌అండ్‌టీకి చెల్లించేందుకు 3% వడ్డీపై ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నాం. అందుకోసం రూ.80 కోట్లనూ చెల్లించాం. మరో గంటలో రుణం విడుదల కావాల్సిన సమయంలో కేంద్రంలోని పెద్దల ఆదేశంతో ఆ సంస్థ ఆపేసింది. ప్రస్తుతం ఒక కి.మీ. మెట్రోరైల్ నిర్మించాలంటే రూ.300 కోట్లు అవుతుంది. భూసేకరణ ఖర్చు అదనం. నగరంలో మెట్రోరైలు 70 కి.మీ. ఉంది. 70×300 ప్రకారం లెక్కిస్తే దాని విలువ రూ.21 వేల కోట్లు. అయితే మెట్రో ప్రస్తుతం యేటా రూ.600 కోట్ల నష్టంలో నడుస్తోంది. నష్టం మరో 20 ఏళ్లు కొనసాగితే రూ.12 వేల కోట్లకు చేరుతుంది. అందుకే ఇప్పుడున్న ప్రాజెక్టును యథాతథంగా ఇచ్చేస్తే వారి బ్యాంకు లోన్లను మేమే చెల్లిస్తామని నచ్చజెప్పి ప్రాజెక్టును రూ.15 వేల కోట్లకు తీసుకున్నాం. వాళ్లు ఈ ప్రాజెక్టు కోసం 9% వడ్డీకి రుణాలు తెచ్చుకున్నారు. మేం ఐఆర్ఎఫ్‌సీ నుంచి 3.5% వడ్డీకే తీసుకోవాలని నిర్ణయించాం. ఫలితంగా బ్యాంకుల రుణాలపై నెలవారీగా చెల్లించాల్సిన వడ్డీ రాష్ట్ర ప్రభుత్వానికి మిగులుతుంది. ఒకవేళ మెట్రోను పూర్తిగా కేంద్రమే నిర్మించినా మాకభ్యంతరం లేదు. ఇంత ఉదారంగా చెప్పినా అనుమతులు ఇవ్వకపోవడం వెనుక రాజకీయ కారణాలు తప్పితే ఇంకేమీ కనిపించడంలేదు. ఈ సమస్యపై కోర్టుకెళ్లే ఉద్దేశం మాకు లేదు. ఒకవేళ కోర్టుకు వెళితే సమస్య ఎప్పటికి తేలుతుందో ఎవ్వరికీ తెలియదు. విదేశీ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవాలన్నా కేంద్ర ప్రభుత్వ ఆమోదం తప్పనిసరి. అందువల్ల దీని భవిష్యత్తును నిర్ణయించాల్సింది కేంద్రమే.

ప్రజాధనాన్ని సద్వినియోగంలోకి తెస్తాం

కాళేశ్వరం పునరుద్ధరణ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సాంకేతిక నిపుణులు చెప్పిన ప్రకారం మాత్రమే ముందుకెళ్తాం. ఈ ప్రాజెక్టును కట్టిన ఇంజినీర్లను సలహా అడిగితే వారు... అంతా బాగుందనే చెబుతారు. అలాకాకుండా బయటివారి అభిప్రాయం తీసుకోవాలన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని ఎన్‌డీఎస్‌ఏ సహాయం కోరాం. వారి నివేదికల ప్రకారం మేం పనిచేస్తాం. ఇందులో నేను ప్రజాప్రయోజనాలనే తప్పితే వ్యక్తిగత ప్రతిష్ఠ, రాజకీయ ప్రయోజనాలను చూడటంలేదు. ప్రాజెక్టును పునరుద్ధరించి ప్రజాధనాన్ని సద్వినియోగంలోకి తేవాలన్నదే మా ప్రధాన ఉద్దేశం.

*** 'కృష్ణా' విషయంలో రాష్ట్రానికి అన్యాయం చేసిందే కేసీఆర్**

కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం చేసిందే కేసీఆర్. మాకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది ఆయనే. ఆ నీళ్లను ఉపయోగించుకోవడానిక్కూడా కృష్ణా పై కల్వకుర్తి, డిండి, పాలమూరు, ఎస్ఎల్‌బీసీల్లో ఒక్కటీ పూర్తి చేయలేదు. పదేళ్లలో వీటిని ఎందుకు పూర్తి చేయలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలి. పోలవరంబనకచర్ల కేసీఆర్ ఆలోచనల్లోంచి పుట్టిందే. ఈ ప్రాజెక్టు గురించి తానే చంద్రబాబుకు చెప్పానంటూ ఆయన అసెంబ్లీలో చేసిన ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వినాలి. లేని ఆలోచనను చంద్రబాబుకు పుట్టించిందే ఈయన. కేసీఆర్ గత 30 ఏళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వంలోనో, కాంగ్రెస్ ప్రభుత్వంలోనో ఉన్నారు. పదేళ్లు సొంత ప్రభుత్వాన్నినడిపారు. అందువల్ల తప్పులన్నింటికీ ఆయనే బాధ్యత వహించాలి తప్పితే తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నేనుకాదు. 30 ఏళ్లల్లో వాళ్లు అధికారానికి ఎప్పుడూ దూరంగా లేరు. నేను ఎప్పుడూ అధికారంలో లేను. అయినా వారు చేసిన తప్పులను సరిదిద్దడానికి సిద్ధంగా ఉన్నా. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచినప్పుడు కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నాయిని నర్సింహారెడ్డే ఉన్నారన్నది వారు గుర్తుంచుకుంటే మంచిది.

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు విశాఖపట్నం పేరు నామకరణం

విశాఖపట్నం రీజియన్‌కు సేవలందించే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంపై ప్రయాణికుల్లో కొంత గందరగోళం కొనసాగుతోంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన ఈ కొత్త విమానాశ్రయం, గత ఆగస్టు 17వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించింది. అయితే, దీనికి కేటాయించిన IATA కోడ్, ప్రదేశం విషయంలో ఇప్పటికీ స్పష్టత కొరవడుతోంది. గతంలో విశాఖపట్నం నగరంలోని ఐఎన్ఎస్ డేగా వద్ద ఉన్న సివిల్ ఎన్‌క్లేవ్ నుంచి విమాన సర్వీసులు నడిచేవి. దీని IATA కోడ్ 'VTZ'. అయితే, భోగాపురంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రారంభమవడంతో, పాత ఎయిర్‌పోర్ట్‌ను వాణిజ్య కార్యకలాపాలకు మూసివేశారు. అదే సమయంలో, 'VTZ' కోడ్‌ను భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ చేశారు. విమానాశ్రయం భౌగోళికంగా భోగాపురంలో ఉన్నప్పటికీ, విశాఖపట్నం నగరానికి సేవలందిస్తుండటంతో టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లలో అయోమయం నెలకొంది. 'VTZ' కోడ్‌ను చూసి చాలామంది ప్రయాణికులు అది విశాఖ నగరంలోని విమానాశ్రయంగా భావిస్తున్నారు. వాస్తవానికి, ఈ ఎయిర్‌పోర్ట్ విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గందరగోళం నేపథ్యంలో IATA కీలక ప్రకటన చేసింది. ఈ విమానాశ్రయం నగరం పేరును భోగాపురం నుంచి విశాఖపట్నంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఈ మార్పు ఈ ఏడాది నవంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఎయిర్‌పోర్ట్ కోడ్, నగరం విషయంలో కొంత గందరగోళం నెలకొనడంతో ఈ మార్పు చేస్తున్నట్లు ఐఏటీఏ వివరించింది. ఇప్పటివరకు ఈ విమానాశ్రయ వివరాలు VTZ కోడ్‌తో, భోగాపురం నగరంతో అనుసంధానమై ఉన్నాయి. నవంబర్ 21 నుంచి కోడ్ VTZ గానే ఉన్నప్పటికీ, నగరం పేరు భోగాపురం స్థానంలో విశాఖపట్నంగా కనిపిస్తుంది. ఈ మార్పు వల్ల టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు, గందరగోళం ఉండవని ప్యాసింజర్స్ అసోసియేషన్ పేర్కొంది. విశాఖపట్నం పేరుతో ఉండటం వల్ల ప్రయాణికులు సులభంగా విమానాశ్రయాన్ని గుర్తించి టికెట్లు బుక్ చేసుకునేందుకు వీలు కలుగుతుంది.

విక్రాంత్‌పై రఫేల్ గర్జన.. సరికొత్త చరిత్ర లిఖించిన నేవీ

భారత నౌకాదళ సామర్థ్యాన్ని ఇనుమడింపజేసే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయంగా నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మెరైన్ యుద్ధ విమానం అక్టోబర్ 29న తొలిసారిగా విజయవంతంగా ల్యాండ్ అయింది. తొలి ప్రయత్నంలోనే ఈ ఫీట్‌ను సాధించడం ద్వారా భారత నౌకాదళం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ విజయవంతమైన ల్యాండింగ్‌తో, ఐఎన్ఎస్ విక్రాంత్ కార్యకలాపాల్లో రఫేల్ విమానాలను అనుసంధానించే ప్రక్రియలో కీలక ముందడుగు పడినట్లయింది. ప్రస్తుతం భారత నౌకాదళం గోవాలో రఫేల్ మెరైన్ విమానాలతో విస్తృతమైన ఫ్లైట్ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి కార్యకలాపాలు సాగించడానికి ఈ విమానాలకు అవసరమైన మార్పులను అంచనా వేయడం, వాటి అనుకూలతను నిర్ధారించుకోవడం ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. తాజా ల్యాండింగ్ ఈ ప్రక్రియలో ఒక ముఖ్యమైన విజయం. కాగా, భారత నౌకాదళం కోసం 26 రఫేల్ మెరైన్ విమానాల కొనుగోలుకు భారత్, ఫ్రాన్స్ మధ్య 2025 ఏప్రిల్ 28న ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంలో భాగంగా 22 సింగిల్ సీట్ ఫైటర్ జెట్‌లు, 4 ట్విన్‌సీట్ శిక్షణా విమానాలు భారత్‌కు అందనున్నాయి. ఈ విమానాలతో పాటు ఆయుధాలు, సిమ్యులేటర్లు, పరికరాలు, లాజిస్టిక్స్ మద్దతు కూడా ఈ ప్యాకేజీలో భాగంగా ఉన్నాయి. 2030 నాటికి ఈ విమానాల డెలివరీలు పూర్తికానున్నాయి. ఈ ఒప్పందంలో సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి కూడా పెద్దపీట వేశారు. ఇందులో భాగంగా స్వదేశీ ఆయుధాలను రఫేల్ విమానాలకు అనుసంధానించడం, విమానాల ఫ్యూసిలేజ్‌లను భారత్‌లోనే తయారు చేసేందుకు ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం, ఇంజిన్లు, సెన్సార్లు, ఆయుధాల కోసం నిర్వహణ, మరమ్మతులు, ఓవర్‌హాల్ సౌకర్యాలను దేశీయంగా ఏర్పాటు చేయడం వంటివి ఉన్నాయి.

చౌటుప్పల్ సిఐని సన్మానించిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ సిఐ డి సతీష్ రెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చౌటుప్పల్ సిఐ సతీష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ సిఐ సతీష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ఇప్ప వెంకటేష్, ఎర్రగోని లింగస్వామి యాదవ్, అధికార ప్రతినిధి చామకూర యాదయ్య, ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బండమీది మల్లేష్, ఎండి వాయిద్దీన్, వర్కాల వెంకట కుమార్ గౌడ్, సెక్రటరీలు గుండెబోయిన మణిత ఐలయ్య యాదవ్, ఎండి పరాజ్, మాదని గోపాల్, బత్తుల రాజు, ఓర్సు రాజు, మట్టపల్లి యాదగిరి, దొమ్మాటి దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో స్వచ్ఛత సేవ కార్యక్రమం



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : రామన్నపేటప్రాజెక్టు ప్రాజెక్టు పరిధిలోని వలిగొండ మండల కేంద్రంలోస్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభంవెంకట పాపి రెడ్డి సిడిపిఓ వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత , పంచాయతీ కార్యదర్శి రసూల్అంగన్వాడి టీచర్స్ పంజాల పద్మావతి పబ్బు నాగమణివార్డ్ నెంబర్లు కూర శ్రీను బలుగూరి నరేష్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తల్లులు హాజరయ్యారు.

విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : విద్యార్థి దశ నుండే చట్టాల పై కల్పించాలని బోథ్ జడ్జి కుంభ సందీప్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చేర జిల్లా పరిషత్ స్కూల్ లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కుంభ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్టం సురక్షితమైన-అసురక్షితమైన స్పర్శలు వ్యక్తిగత హద్దులు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, సహాయం అందేవరకు చెబుతూనే ఉండాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్ న్యాయవాది కుమ్మరి విజయ్ కుమార్ పిసి లైలా అంబాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బకన్నా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో రాణించాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: నాణ్యమైన ఆభరణాలు విక్రయించి కష్టమర్ల నమ్మకాన్ని సాధించి వ్యాపారంలో రాణించాలని సూర్యాపేట పట్టణ జువెలరీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణంలోని మెయిన్ రోడ్ లో శ్రీ నవ్య జ్యువలరీ షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారు ఆభరణాల వ్యాపారంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యూయలరీ షాప్ నిర్వాహకులు వీరబోయిన వెంకన్న, వీరబోయిన రాము, నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ప్రశాంత్, మాజీ సర్పంచ్ చిన్న వెంకన్న భవాని , వెంకట సైదులు, ఇంకా బొమ్మ పెద వెంకన్న, బొమ్మ అంజయ్య ,బొమ్మ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నీ నో ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్ట ప్రణాళిక

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా : త్రాగునీటితో వృధా చేయొద్దని, ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, గ్రామంలోని నీటి వనరుల లభ్యత ఇందిర ఇండ్లు వి బి జి రామ్ పనులపై ఎంపీడీవో తో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో ప్రభావం వల్ల త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ త్రాగునీటిని వృధా చేయొద్దని, నీటిని సంరక్షించాలన్నారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మొదటి ,రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి మొదలు పెట్టిన వారిని మోటివేషన్ చేసి, అధికారుల సూచనలతో తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. బి వి జి రామ్ జి ఉపాధి హామీ పథకంలో అనేక రకాల పనులు ఉన్నాయని, ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక సర్పంచ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లో ధాన్యం అమ్మి.. ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

*** మల్కాపురం, ఎనగంటి తండ, అల్లాపురం, పీపల్ పహాడ్, దేవలమ్మ నాగారం, దామెర ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

*** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి.. ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం, ఎనగంటి తండ, అల్లాపురం, పీపల్ పహాడ్, దేవలమ్మ నాగారం, దామెర గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయిన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తరలించాలన్నారు. రైతులకు సకాలంలో ఖాతాలలో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రైతులకు వర్షం పచ్చే సమయంలో పట్టాలను అందించాలని సూచించారు. రైతులందరూ ధాన్యాన్ని ఎండబెట్టి తూర్పార పట్టి 17తేమ శాతం ఉండే విధంగా శుభ్రం చూసుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పి ఎస్ సీ ఎస్ చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్ లు సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్, పులనగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్, గిర్కాటి నిరంజన్ గౌడ్, కరెంటోతు రాజు నాయక్, టేకుల మంజుల దిలీప్ రెడ్డి, సాతిరి శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ లు మార్కెటింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కోశాధికారి సుమలత, ఏపీఎం యాదయ్య, సీసీలు నర్సింహ, కల్పన మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని పొదుపుగా వినియోగించాలి

*** అధికారులకు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం**



నర్సాపూర్, (ప్రజాస్ఫూర్తి) :రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.శుక్రవారం కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి, గ్రామంలో తాగునీటి లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, గ్రౌండింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లు మంజూరై నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను అధికారులు వ్యక్తిగతంగా కలిసి ప్రోత్సహించాలని తెలిపారు.బీవీజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, వివిధ కేసుల ఫైళ్లు, పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ వాహనాల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా వంటి కార్యకలాపాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పటిష్టమైన గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సేవించే యువతను గుర్తించి డీఅడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తూ వారిని సాధారణ జీవనంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనలో విశేషంగా కృషి చేసే పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో గౌరవంగా, సౌమ్యంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరికీ సమానంగా విధులు కేటాయించేలా పర్యవేక్షించాలని, ప్రతి వారం పరేడ్ నిర్వహిస్తూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలని తెలిపారు. కేసుల దర్యాప్తు పూర్తి చేసి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేసి నేరస్తులకు కోర్టులో శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు నిందితులు విచారణకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా పర్యవేక్షించాలని, కోర్టుకు హాజరుకాని వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పోలీస్ స్టేషన్‌లోని ప్రతి రికార్డు, కేసు ఫైల్‌ను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖకు ఉన్న కీర్తి ప్రతిష్టలు ఏమాత్రం తగ్గకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సిబ్బంది వ్యతిల పట్ల నిజాయితీ తో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, సంజయ్, హరూన్ అలీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ఫోటో షేర్ చేస్తున్నారా తస్మాత్ జాగ్రత్త



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: సాంకేతికత పెరిగిన నేపథ్యంలో వాట్సాప్,ఫేస్ బుక్ లలో ఫోటోలు పెట్టే విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి సూచించారు."సురక్ష బచ్ పన్ అభియాన్" కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ లోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల,గీతాంజలి హైస్కూల్, ఫాతిమా హైస్కూల్ లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు పంచుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, కొన్ని సార్లు ఇవి బాలలపై తీవ్రమైన నేరాలకు దారితీస్తాయని హెచ్చరించారు. లైకుల కోసం పెట్టే ఫోటోలతో మొదలయ్యే పరిచయాలు నేరాలకు కారణమవుతున్నాయని వివరించారు.బాలికలు, మహిళలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేస్తూ,భారత రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను ఉటంకించారు.18 ఏళ్లు నిండిన వారు ఎవరైనా,బాలలతో ఇష్టపూర్వకంగానైనా అసభ్యంగా ప్రవర్తిస్తే పొక్సో చట్టం కింద శిక్ష తప్పదని స్పష్టం చేశారు.అదేవిధంగా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజ్ కృష్ణ మహబూబాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సంస్థ ప్యానెల్ న్యాయవాది వై.చెన్న మల్లారెడ్డి, షీ టీం ఇన్ స్పెక్టర్ సునంద,మానవ అక్రమ రవాణా నిరోధక శాఖ అధికారులు, పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.

ఐలు మహాసభలను విజయవంతం చేయాలి

- మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- తడక మోహన్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 31వ తేదీన యాదాద్రి భువనగిరి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రెండవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు తడక మోహన్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చౌటుప్పల్ కోర్టు ఎదుట జిల్లా రెండో మహాసభలు వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తడక మోహన్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, న్యాయవాదుల హక్కుల సాధన కోసం ఐలు నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరవుతున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా న్యాయవాదులందరూ మహాసభలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జెల్ల రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, న్యాయవాదులు జల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, పిట్టల భరత్, గర్దాసు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

- సర్పంచ్ టేకుల మంజుల దిలీప్‌రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పరిసరాల పరిశుభ్రత..ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలోని అంగన్వాడి వద్ద శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం పరిసరాలను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి ఉపసర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యులు ఎంజాల లింగస్వామి, యంజాల అమృత, భూతం లింగస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, అంగన్వాడీ టీచర్ అమృత, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు న్యాయం చేయాలి : జోగు ప్రకాష్



జనగామ, ప్రజాస్ఫూర్తి : మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు వెంటనే ఇంటి నంబర్లను కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన 72 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయా లని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అ బ్బాస్ మా ట్లాడుతూ 2012-13 లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా ఇళ్లు నిర్మించు కున్న పేదలకు ఇంటి నంబర్లు కేటాయిం చాలని, పట్టాలను వెనక్కి తీసుకునే ఆలోచన విరమించు కోవాలని కోరారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకు ని పేదలకు న్యాయం చేయాలని, వీర నారి ఐలమ్మ నగర్ లో మౌలిక వసతు లు కల్పించాలని డిమాండ్ చేశారు. స మస్యలు పరిష్కరించకపోతే ఆందోళన లు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రిమ్స్ లో మరింత మెరుగైన సేవలు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. శుక్రవారం రిమ్స్ మెడికల్ కళాశాలలో డైరెక్టర్ ఛాంబర్ లో రిమ్స్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, వైద్య సేవలు, మౌలిక వసతులు, పరిష్కరించాల్సిన పెండింగ్ సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులు, విద్యుత్ మరమ్మతులు, ఆక్సిజన్ పైప్‌లైన్‌కు సంబంధించిన సమస్యలను



తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్దేశించిన కాలపరిమితిలోగా అన్ని పనులను పూర్తి చేసి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ, రోగుల సంరక్షణ,భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించేలా, సమయపాలన పాటించేలా సంబంధిత కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న పాత సామగ్రి, స్క్రాప్ వస్తువులను నిబంధనల ప్రకారం కండెమ్నేషన్ ప్రక్రియ చేపట్టి తక్షణమే తొలగించాలని ఆర్ఎంఓ డాక్టర్ విజయసారథిని ఆదేశించారు.రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాధన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంకుమార్, మున్సిపల్ సహాయ ఇంజనీర్ అరుణ్, డ్రగ్ ఇన్స్పెక్టర్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఇంజనీరింగ్ అధికారులు, రిమ్స్ విభాగాధిపతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాసర అమ్మవారిని దర్శించుకున్న మైనంపల్లి హనుమంతరావు



ప్రజాస్ఫూర్తి,ఖైసా : నిర్మల్ జిల్లా బాసర లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మహారాష్ట్ర ఎమ్మెల్సీ హేమంత్ పాటిల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఢిల్లీలో కాంగ్రెస్ తలపెట్టిన మహా ధర్నాకు కార్ ర్యాలీ ద్వారా తరలి వెళ్లారు..స్థానిక సర్పంచి వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మమ్మయి రమేష్, తో పాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ప్రజాస్ఫూర్తి : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం స్టేషన్ ఘన్ పూర్ మండలం మీదికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సం దర్శించి విద్యాబోధన, మధ్యాహ్న భోజ నం, తరగతి గదులు,వంటగది,పాఠశా ల పరిసరాలను పరిశీలించారు. విద్యా ర్థులతో మాట్లాడి భోజనం, పాఠ్యపుస్త కాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అ భ్యసన సామర్థ్యాలను పరిశీలించి సైన్స్ పాఠ్యాంశాలను స్వయంగా బోధించారు. చదువులో వెనుకబడిన విద్యా ర్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి స బ్జెక్టును సులభంగా అర్థమయ్యేలా బో ధించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ అందించాలని, వం టశాలలో గ్యాస్ పొయ్యి మీదనే వంట లు చేయాలని ఆదేశించారు. ఉపాధ్యా యులు సమయపాలన పాటిస్తూ బా ధ్యతా యుతంగా విధులు నిర్వహించా లని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు శోభారాణి,పంచాయ తీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొ న్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*** ఎంపీడీఓ రాజేష్ కుమార్**



అందోలు,ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాజేష్ కుమార్ అన్నారు. శుక్రవారం అందోలు మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేస్తుందన్నారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2461, సాధారణ రకానికి రూ.2441 మద్దతు ధరను చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వడ్ల రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ కలుపుకొని రూ.2961 అందిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులేవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు , ఉపసర్పంచ్ బేగరి మరియమ్మ, వార్డు సభ్యులు సి.హెచ్. దుర్గమ్మ, కె.రుక్మమ్మ, ఎ.పోచయ్య, ఎ.జోగినాథ్,జిల్లా ఆడిట్ ఆఫీసర్ కిషన్, ఏపిఓ. అర్చన, పంచాయితీ సెక్రటరీ సయ్యద్ అహ్మద్, ఐకేపీ సీసీ సత్యనారాయణ, ఐకేపీ వీఓఏ మల్లయ్య, జీ. కల్పన, జి. సంతోష రైతులు యం. రాములు, సాయిలు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల పెన్షన్ దరఖాస్తులపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల కేంద్రంలో గీత కార్మికుల పెన్షన్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న గీత కార్మికుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.దరఖాస్తుదారుల ఐడీ కార్డులు గీత కార్మికుల లైసెన్స్, వయస్సు ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు, ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. అర్హులైన గీత కార్మికులను గుర్తించి ప్రభుత్వ పెన్షన్ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు పెన్షన్ ఎంతో ఆర్థిక భరోసాగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం అందించాలి

*** కలెక్టర్ కుమార్ దీపక్**

ప్రజాస్ఫూర్తి ,జన్నారం : జన్నారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం



సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.నిర్మాణంలో ఉన్నభోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్నిసందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి, సంబంధిత ప్రాంతాలలో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారి ఉమాశ్రీ కి,వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికొకసారి / కనీసం నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

*** యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) పోలీసులు పిలుపునిచ్చారు. కెరమెరి మండల కేంద్రంలో శుక్రవారం ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో స్థానికులు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఎస్సై బిక్కులాల్, కానిస్టేబుల్ దినేష్, మహిళా కానిస్టేబుల్ వరలక్ష్మి మాట్లాడుతూ..మానవ అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలు, సమాజంపై దాని దుష్ప్రభావాలను వివరించడంతో పాటు తీసుకోవాలోసిన జాగ్రత్తలపై



అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలు లేదా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వీటితో పాటు పోక్సో చట్టం, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు విడమరిచి చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి సహాయం కావాలన్నా హెల్ప్‌లైన్ నంబర్ 04045210960 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి సాక్షిగా కాంగ్రెస్

ఇంద్రవెల్లి పాంచ జన్య సంకల్ప సభలో కవిత కామెంట్స్



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్తూపం సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తున్నారని టీఆర్ఎస్ అధినేత కవిత అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి లో నిర్వహించిన పాంచజన్యం సంకల్ప సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సభ కచ్చితంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని ,అందులో ప్రధాన పాత్ర మా టీఆర్ఎస్ పార్టీదే ఉంటుందన్నారు. మొదటగా రాంజీగోండు,వన్నెల ఎల్లన్న,వెడ్మరాము స్వతంత్ర్యం కోసం పోరాటం చేసినవారికి నివాళులు అర్పించారు.కొమురంభీం తలుచుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆనాడు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మీటింగ్ పెట్టకుంటే వేలాది మంది ఆదివాసీలు ఇంద్రవెల్లికి వస్తున్నారని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలను కాల్చిచంపారన్నారు. ఇంద్రవెల్లి అమరవీరులను రేవంత్ రెడ్డి గుర్తిస్తామని చెప్పారు. కానీ కేవలం రూ. 5 లక్షలు ఇచ్చి అవమానించారన్నారు. అమరవీరుల సాక్షిగా అధికారంలోకి వచ్చి వారిని ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ప్రకృతివనాలు ఉన్న జిల్లాలో పేదరికం 750 ఊర్లకు బదులు ఒక్కటి లేకపోవడం బాధకరమన్నారు. రంగారెడ్డి తలసరి ఆధాయం 11 లక్షలు ఉంటే, ఉమ్మడి జిల్లాకు 2 లక్షల తలసరి ఆదాయం లేదన్నారు. మన ఆదిలాబాద్ జిల్లా నుంచి 20 శాతం ఆదాయం వచ్చేదని, ఇప్పుడు అభివృద్ధిలో 25 స్థానాల్లో ఉందన్నారు. జిల్లాకు రెండు నెలలకు ఒకసారి వస్తానన్న సీఏం ఇప్పటి వరకు రెండు మార్లే వచ్చారన్నారు. కాగజ్ నగర్ కు 1.50 లక్షల ఎకరాలకు నీళ్లురావాల్సి ఉంటే కేవలం 6 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు వస్తున్నాయన్నారు. జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు ఏళ్లకేళ్లు కొనసాగుతోందన్నారు. రైతులను పంటలేయొద్దన్నముఖ్యమంత్రి పదవిలో ఉండకూడదన్నారు. కరువు ఉట్టిగా రాలేదని, ఏడాది ముందే తెలుసు అయినా మహారాష్ట్ర సీఏంతో మాట్లాడలేదన్నారు. ఒకకొత్త రాజకీయ శక్తిగా ప్రజలకు ముందుకొచ్చామన్నారు.ఆడబిడ్డ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఉచితంగా వైద్యం తీసుకొస్తామనని హామీ ఇచ్చారు.రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు యువతకు రుణాలు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ మోసాలు, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి:



ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగాపూర్ గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా ఆన్‌లైన్ ఆఫర్లు, గిఫ్ట్‌ల పేరుతో జరిగే సైబర్ మోసాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం గానీ, ఓటీపీ వివరాలు తెలపడం గానీ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గంజాయి, గుడుంబా అక్రమ విక్రయాలు, వినియోగంతో కలిగే అనర్థాలను వివరించి, గ్రామాల్లో ఎలాంటి అసాధారణ కార్యకలాపాలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని ఈ కార్యక్రమంలో రెబ్బెన సీఐ ఎం. సంజయ్ కుమార్, ఎస్సై వెంకటకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

*** జిల్లా కలెక్టర్ కె. హరిత**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి:ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగది, వంట సామగ్రి, నిత్యావసర సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల సంఖ్య, విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. వసతి గృహ పరిసరాలతో పాటు వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు – సర్పంచ్ బోద సైదిరెడ్డి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి మండలం ఎల్‌బీ నగర్ గ్రామంలో కందుల కోటమ్మ, బల్లెడ్డి గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ బోద సైదిరెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఏఈ యోగి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి వీరరెడ్డి, అనిల్, ఇళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పిల్లి అంజయ్య, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి

*** ఏసీబీ డీఎస్పీ పి.సాంబయ్య**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జనగామ ము న్సిపాలిటీ కార్యాలయంలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా అవినీతి నిర్మూ లన పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్య అ తిథిగా హాజరైన వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ పి.సాంబయ్య మాట్లాడుతూ ప్ర భుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ని జాయితీ, నిబద్ధత, పారదర్శకత పాటిం చాలని సూచించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని తెలిపా రు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో అవినీతికి దూరంగా ఉంటూ నిజాయి తీగా విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ డిప్యూటీ ఈఈటి. రాజ్‌కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సంతోషి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి అడ్డా రాజకీయంగా పోరాటాలకు గడ్డగా మారుతోంది

*** సిఎం రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కేసీఆర్, నిన్న కవిత ప్రముఖులకంతా ఇంద్రవెల్లి సెంటిమెంట్**



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి అడ్డా రాజకీయంగా పోరాటాలకు గడ్డగా మారుతోంది. నాటి నిజాం కాలం నుండి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతంలో తెలంగాణ కోసం ఉద్యమ బాట పట్టిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇలా రాష్ట్రంలోని ప్రముఖులంతా తమ శంఖారావాన్ని అమరవీరుల స్తూపం సాక్షిగా పూరించినవారే. అదే సెంటిమెంట్ తో టిఆర్ఎస్ అధినేత కవిత సైతం శుక్రవారం ఇంద్రవెల్లి లో సమర శంఖారావాన్ని పూరించింది.. ఇలా రాష్ట్రంలోని ప్రముఖులంతా ఇంద్రవెల్లి అడ్డానే తన పోరుబాటకు గడ్డగా ఇలా రాష్ట్రంలోని ప్రముఖులంతా ఇంద్రవెల్లి తన పోరుబాటకు గడ్డగా ఎంచుకుంటున్నారు.

ఇంటర్‌లో కొత్త పరీక్షా విధానం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : ఇంటర్మీడియట్ లో ప్రవేశపెట్టిన నూతన పరీక్షా విధానం పై అధ్యాపకులు విద్యార్థులకు అవగా హన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 2026 -27 విద్యా సంవత్సరం నుంచి అమల య్యే కొత్త పరీక్షా విధానాన్ని పకడ్బందీ గా అమలు చేయాలన్నారు. విద్యార్థుల ప్రతిభను రాత పరీక్షలతో పాటు ప్రాజె క్టులు, ప్రాక్టికల్స్, అసైన్‌మెంట్ల ద్వారా అంచనా వేయాలని సూచించారు. కళా శాలల్లో ప్రయోగశాలల సౌకర్యాలు,భద్ర తా ఏర్పాట్లను పరిశీలించి 15 రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారిలో విషయ పరిజ్ఞానం,ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపొందించాలని తెలి పారు. సమావేశం లో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జితేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన రొడ్డ కిష్టయ్య ఇటీవల మృతి చెందారు. కిష్టయ్య దశదినకర్మ శుక్రవారం నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి దశదినకర్మకు హాజరై, రోడ్డ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండ శేఖర్, బొమ్మని రాజశేఖర్, బూత్ అధ్యక్షులు మిరియాల సంతోష్, నాటి శివ, తొర్పునూరి దయాకర్, మార్గం వెంకటేష్, రేఖ జంగయ్య, మిర్యాల రవి, రవి చారి, సురేష్, నాటి సాయి, బాతరాజు సాయి, అంతటి రాజేష్, మార్గం నరేష్, దూడల నితీష్ ఆనగంటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసును తప్పుదారి పట్టిస్తున్న భట్టి విక్రమార్క



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య విషయంలో అసలు దోషులను పట్టుకోకుండా, కేసు పక్కదారి పట్టిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బర్తరఫ్ చేయాలని, డిప్యూటీ సీఎంకు తొత్తుగా మారిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ.. కూసుమంచి మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ.. సామినేని రామారావు హత్య జరిగి సంవత్సర కాలం గడిచిన అసలు దోషులను వదిలిపెట్టి రామారావు హత్యకు సంబంధం లేని వ్యక్తులను అరెస్ట్ చేశారని, భట్టి విక్రమార్క ను కాపాడేందుకే పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారని, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బట్టి విక్రమార్క తొత్తుగా మారార ని విమర్శించారు. అసలు నిందితులను కాపాడేందుకు, హత్యకు కారణాలను వెల్లడించకుండా అరెస్ట్ నిందితులను, రామారావును ఎందుకు హత్య చేశారని వివరాలు కూడా చెప్పకుంటా పోలీస్ కమిషనర్ ప్రెస్ మీట్ ముగించారని ఆయన తెలిపారు. హత్యకు గల ఆధారాలను వెల్లడించకుండా పోలీసులు సరిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ నాయకులు శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న, చీర్ల రాధాకృష్ణ, ఎర్రబోయిన సురేష్, పందిరి వీరారెడ్డి,కందుల బాబు,కర్ణబాబు,ఎస్కే బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం

*** ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో రూ.85లక్షలు తాగునీటి అవసరాలకు కేటాయింపు**

*** చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రాబోయే ఎల్ నినో కరువు ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రానున్న ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ రూ.85లక్షలు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా కొత్త బోర్లు, మోటార్లు, పైప్‌లైన్ల ఏర్పాటు, ప్రైవేటు బోర్ల లీజు మరియు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నారు. అదేవిధంగా వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణం, ఊర చెరువు పూడికతీత తదితర అభివృద్ధి పనులకు రూ.1.06కోట్లకు పైగా, మున్సిపల్ కార్యాలయ సాధారణ పరిపాలన, నిర్వహణ, ఇతర అవసరాలకు రూ.28.27లక్షల నిధులకు కలిపి మొత్తం రూ. 2.28 కోట్లకు మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ కౌన్సిల్ లో ప్రవేశపెట్టగా, కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, రాబోయే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కౌన్సిల్ ముందుకెళ్తుందన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కోసనం రాకేష్ రెడ్డి, పాలేపల్లి లక్ష్మి, పల్లె లావణ్య, ఉడుతల యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆలె శైలజ, కాసర్ల మంజుల, బద్రి గాలయ్య, దేవి రమ్య, పాక చిరంజీవి, బత్తుల వాణి, ఉడుగు జ్యోతి, గడ్డం ఇందిర, బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి, బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, హస్నూ మహమ్మద్, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు, సందగట్ల విజయ, షేక్ సబీనా, వివిధ శాఖల అధికారులు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఎం. గోవర్ధన్, బి. నవీన్, జి. శ్రీలక్ష్మి, గురువారావు, ల క్ష్మీ నా రా య ణ త ది త రు లు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

*** రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని పీవిఆర్ గార్డెన్స్ లో ఏదులాపురం మునిసిపాలిటీ లోని 176 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవారి ఒక స్లాబ్ ఇళ్లలో ఉండాలనే కల, ఆశ ఏదైతే ఉందో అది నెరవేర్చాలనే తపనతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఆడబిడ్డకు రూ. 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని గావు కేకలు పెట్టినా, ఎన్ని పొర్లు దండాలు పెట్టినా, ఎన్ని క్షుద్ర పూజలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్లీ ప్రజల దీవెనలతో అధికారంలోకి వస్తుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురం మునిసిపాలిటీ కి మొదటి విడతలో దాదాపు 467 ఇళ్లు మంజూరు కాగా, ఇందులో దాదాపు 400 వరకు ఇళ్లు నిర్మాణం పూర్తై లబ్ధదారులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. మరో 45 ఇళ్లు మాత్రమే వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని, కొన్ని నెలల క్రితం శాంక్షన్ వచ్చిన 18 మంది లబ్ధదారులు కూడా వేగంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండలంలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం



వలిగొండ, ప్రజాస్ఫూర్తి: వలిగొండ మండలంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రా రంభిం చా రు మండలంలోని ఏ దు ల గూ డెం మాం దా పు రం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో లాంఛనంగా కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ తమ ధాన్యాన్ని దళారీలకు అమ్ముకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొలుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు అంతేకాక అన్నికేంద్రాల పద్ద రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు అలాగే రైతు సంక్షేమ మే ప్రభుత్వ లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని వ్యవసాయ రంగానికి అభివృద్ధిలో తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి స్థానిక వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు నాయకులు కొండూరు భాస్కర్ గౌడ్ కాసుల వెంకన్న మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.

పంచశీల స్కూల్ లో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన



కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి:మూసాపేటలోని పంచశీల స్కూల్లో శుక్రవారం సురక్షిత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూకట్ పల్లి 13వ కోర్టు జడ్జి ఎన్. జాహ్నవి ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. బాడ్ టచ్, గుడ్ టచ్ పై అవగాహన కల్పిస్తూ, ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు ,పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ కళ్లలో కారం చల్లి.. మూడు తులాల బంగారు ఆభరణాలు చోరీ

*** కామారెడ్డిగూడెంలో ఘటన.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో గురువారం ఉదయం చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తండా సుగుణమ్మ ఇంటి వద్ద ఉండగా గుర్తు తెలియని యువకుడు నల్లాల యాదగిరి గురించి ఆరా తీశాడు. అనంతరం ఆమె నీళ్లు పట్టేందుకు బయటకు వెళ్లగా కళ్లలో కారం చల్లి మెడలో ఉన్న బంగారు గొట్టాల గొలుసు,పుస్తెలతాడు ను బలవంతంగా లాక్కొని పరారయ్యా డు. చోరీకి గురైన ఆభరణాల బరువు సుమారు మూడు తులాలు ఉంటుంద ని బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిం దితుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై చిం త రాజు తెలిపారు.

పింఛను దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా :పింఛను దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను ఆయన సమీక్షించారు. దివ్యాంగ, వితంతు, ఒంటరి మహిళలకు సంబంధించి ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎబిసి సెంటర్ (అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం) నిర్వహణకు పటిష్ట ప్రణాళిక రూపొందించాలని వివరించారు. ఎబిసి సెంటర్ ను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో కుక్క కాటుల ప్రమాదాలను నివారించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎస్ టిపి నిర్మాణాల వివరాలు సమీక్షించారు. ఎస్ టిపి అనుమతులు, వాటికి సంబంధించిన ఇతర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీల పరిధుల్లో జరుగుతున్న నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుకను మాత్రమే ఉపయోగించేలా మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డివిఎహెచ్ఓ సురేష్, మైనింగ్ అధికారి తిరుపతి రావు, మున్సిపల్ కమిషనర్లు రవిబాబు, సుందర్ సింగ్, సంతోష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టిహబ్ వైద్య నివేదికల జాప్యంపై డిఎంహెచ్ఓ పలువురు అధికారులకు

*** షోకాజ్ నోటీసులు**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి :జిల్లాలోని టిహబ్ కార్యక్రమం కింద నిర్వహించే ఉచిత వైద్య పరీక్షల శాంపిళ్ల సేకరణ, అలాగే వాటి రిపోర్టులను సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం .మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ (జీజీహెచ్) డాక్టర్ లక్ష్మణ్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ వి.వంశీ కృష్ణకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిషోకాజ్ నోటీసులు జారీ చేశారు.

నక్షదారికి సమగ్ర సర్వే నిర్వహించి ప్రజాప్రయోజనాలకు వినియోగించాలి

*** తహసీల్దార్ భూపాల్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ల వినతి**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): నూతన్ కల్ గ్రామ ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ భూమి 711 సర్వే నంబర్ మీదుగా చింతలకుంట చివరి వరకు ఉన్న పురాతన నక్షదారికి సమగ్ర సర్వే నిర్వహించి, ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు మేడ్చల్ తహసీల్దార్ భూపాల్‌కు వినతిపత్రం అందజేశారు.ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్, వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, దాది నరసింహ, ఓం ప్రకాష్ గౌడ్,వరలక్ష్మి సురేందర్, తదితరులు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనకల్ గ్రామ ప్రధాన రహదారి నుంచి 711 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి మీదుగా చింతలకుంట చివరి వరకు ఉన్న నక్షదారిని పాత రెవెన్యూ రికార్డులు, గ్రామ నక్షాలు, ఇతర అధికారిక పత్రాల ఆధారంగా గుర్తించాలని కోరారు. సంబంధిత రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రహదారి హద్దులను సమగ్రంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.నక్షదారి హద్దులు స్పష్టంగా గుర్తించి, అవసరమైన చోట శాశ్వత హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మార్గం ప్రజల రాకపోకలకు,రైతుల వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ భూమి, నక్షదారి పరిరక్షణతో పాటు భవిష్యత్తులో ఎలాంటి భూవివాదాలు తలెత్తకుండా అధికారిక రికార్డుల ప్రకారం హద్దులు ఖరారు చేయడం అవసరమని పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన సర్వే నిర్వహించాలని ప్రజాప్రతినిధులు కోరారు.

నస్తీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

*** 75 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ**



నర్సాపూర్ (ప్రజాస్ఫూర్తి) :హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 75 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి టాబ్లెట్లు,సిరప్‌లను పంపిణీ చేశారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, కంటి వైద్యం, ఎముకల విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉపసర్పంచ్ మహేందర్, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హుస్నాబాద్ మున్సిపాలిటీలో శానిటేషన్ కార్మికులకు సన్మానం



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో ఉమెన్స్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి పద్మ ఆధ్వర్యంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణ పరిశుభ్రతలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు.జవాన్ పైసా శ్రీకాంత్ సిబ్బంది ఆకారపు, యాదమ్మ, ఆకారపు పద్మ, ముక్కెర శంకరయ్య, మంద సుధాకర్ లను సన్మానించారు అనంతరం ఆమె మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులు లేకుంటే పట్టణం పరిశుభ్రంగా ఉండదని, వారి సేవలు చాలా గొప్పవని చైర్ పర్సన్ దండి లక్ష్మి కొనియాడారు. వారి కష్టాన్ని గుర్తించి ఈ చిన్న సత్కారం చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్య సంపత్, పూదరి వరప్రసాద్ కోఆప్షన్ సభ్యులు సరోజన సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నాము

*** మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రజా ప్రభుత్వంలో సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నాలుగో వార్డు నేత్యా తండాలో ఐదు లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో నిర్మాణం చేయనున్న సిసి డ్రైన్ కు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నాలుగో వార్డు కు 21 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి, నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. నాలుగో వార్డ్ లో బోర్ వెల్ తో పాటు పైపులైన్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు అనే తేడా లేకుండా అన్ని వార్డులలో సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బుక్యా జ్యోతి లింగ నాయక్, ఎ ఇ తిరుమలయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రముఖులు వాజిద్ మియా, సలీం ఆఫ్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం

*** లారీ ఢీకొని కార్మికుడు మృతి**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లా రఘునాథపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం విషాదకర ఘట న చోటుచేసుకుంది. రహదారి డివైడర్ కు రంగులు వేస్తున్న కార్మికులు, వారి వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో ఓ కార్మికుడు అక్కడికక్కడే మృ తి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదం పై దర్యాప్తు చేపట్టారు.

18వ రోజుకు చేరిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె

*** డిమాండ్లను సీఎం, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా.. ఎమ్మెల్యే గండ్ర హామీ**



భూపాలపల్లి, (ప్రజాస్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల డిమాండ్లను సీఎం, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎన్‌హెచ్ఎం జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘురాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్లు జగదీష్, విజయ్, బాలకృష్ణ, మీడియా ఇన్‌చార్జి రాజు, కృష్ణవేణి, పార్వతితో పాటు ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భాగం లక్ష్మీనారాయణ మృతి బాధాకరం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భాగం లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించారు. లక్ష్మీనారాయణ పార్థివ దేహం పై పార్టీ సీనియర్ నాయకులు పోటు వెంకటేశ్వరరావు ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మీనారాయణ తను నమ్మిన సిద్ధాంతం కొరకు తుది శ్వాస వరకు పార్టీలో కొనసాగుతూ అనారోగ్యంతో ఈరోజు మరణించాడు .అనేకమంది తమ స్వార్థం కోసం పూటకో పార్టీ మారుతున్న ఈ రోజుల్లో కామ్రేడ్ లక్ష్మీనారాయణ తను నమ్ముకున్న ఎర్రజెండా నీడలో కొనసాగుతూ గ్రామంలో పార్టీకి అండదండలుగా ఉండేవాడని కొనియాడారు. కామ్రేడ్ లక్ష్మీనారాయణ కు నివాళులు అర్పించిన వారిలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మీకేల్ సీనియర్ నాయకులు పోటు చిన్న వెంకటేశ్వర్లు అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుపారెల్లి నాగయ్య, మేకల కనకారావు పోటు కోటేశ్వరరావు పోటు మోహన్ రావు తాళ్లూరి చిన్న సూర్యం గండు రాంబాబు చనగానే నారాయణ చనగాని లక్ష్మయ్య చింతమళ్ళ అంజయ్య తుళ్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి .రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోలేదని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ విమర్శించారు. శుక్రవారం గరిడేపల్లి మండలకేంద్రంలోఆయనమాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను నియంత్రించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైదిరెడ్డి, సీతారాం రెడ్డి, జాన్ సైదా, వెంకన్న, సైదా నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా :రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం నర్సాపూర్ (జి) మండలం చాక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రీసర్వే చేయాల్సిన భూమి,పట్టా భూములు, ఎస్ఆర్ఎస్పీ భూములు, తదితర భూముల వివరాలు అడిగారు. భూముల హద్దుల గుర్తింపు పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సర్వే బృందం మొత్తం సభ్యుల పర్యవేక్షణలో, సంబంధిత రైతుల సమక్షంలో మాత్రమే సర్వే చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియ చేపట్టే సిబ్బంది తప్పనిసరి ఎండ నుండి రక్షణ పొందేలా టోపీలు ధరించాలని సూచించారు. తాగునీరు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, రైతుల పరస్పర సమన్వయంతో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక రైతుతో మాట్లాడుతూ ఆయన సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి కొరత అంశాలను బేరీజు వేసుకొని తక్కువ నీటితో పండే పంటలు మాత్రమే పండించాలని సూచించారు. రైతులు తమ పంట పొలాలలోపంటకుంటలునిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ విలాస్, సర్పంచ్ సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం

: నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి



నర్సాపూర్ (ప్రజాస్ఫూర్తి) :నర్సాపూర్ పట్టణంలో మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని భారీ శబ్దాలతో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి హెచ్చరించారు.ఈ క్రమంలో నర్సాపూర్ పట్టణానికి చెందిన సిద్దేశ్వర్ స్వామి అనే వ్యక్తి రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌కు మోడిఫైడ్ సైలెన్సర్ అమర్చుకుని అధిక శబ్దంతో, అతివేగంగా వాహనం నడుపుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. అనంతరం అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సైలెన్సర్‌ను తొలగించి అసలు సైలెన్సర్‌ను అమర్చించారు.ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. యువత అనధికారికంగా వాహనాల సైలెన్సర్లను మార్చి భారీ శబ్దాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇలాంటి శబ్దాల వల్ల తీవ్ర అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఇకపై మోడిఫైడ్ సైలెన్సర్లతో పట్టుబడితే కేవలం కౌన్సెలింగ్‌తో సరిపెట్టకుండా కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.

పట్టుబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

*** సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గుగులోత్ సాంపూ నాయక్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో పట్టు బద్రులు గ్రాడ్యుయేట్ ఓటర్లు ప్రతి ఒక్కరూ నవంబర్ 6 తేదీ వరకు తమ యొక్క ఓటు హక్కును అప్లై చేసుకోవాలని సింగల్ విండో మాజీ డైరెక్టర్ గుగులోతు సాంపు నాయక్ అన్నారు ఈరోజు గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి దరఖాస్తు ఫారంలు అందించి వారిని తమ యొక్క ఓటును నమోదు చేసుకోవాలని వారికి సూచించారు డిగ్రీ పూర్తి చేసిన వారు బీటెక్ చేసిన వారు టీచర్లు గ్రాడ్యుయేట్స్ సోదరులు తమకు సమయం లేకున్నా మీ యొక్క పత్రాలను మాకు అందజేస్తే మేము ఓటు నమోదు చేసి మీకు ఇస్తామని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుగులోత్ సందీప్ నాయక్ నరేందర్ నాయక్ గ్రాడ్యుయేట్ ఓటర్లు కరుణాకర్ నాయక్ రామకోటి నాయక్ రవీందర్ నాయక్ రవి నాయక్ నాయకులు కోటయ్య లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఓపిక, సహనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*** విద్యార్థులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె.జీవన్ కుమార్ పిలుపు**

జయశంకర్ భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): జీవితంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఓపిక, సహనంతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె.జీవన్ కుమార్ విద్యార్థులకు సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 'సురక్ష బచ్పం అభియాన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఆదర్శనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తాడూరు మహతి వైష్ణవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, సీఐ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

MOVIE TIME



ఛత్రపతి శివాజీగా కాంతార హీరో..

ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం వెండితెరపై ఆవిష్కృతం కాబోతుంది. మరాఠా వీరుడి బయోపిక్‌లో కాంతార ఫేమ్ రిషభ్ శెట్టి హీరోగా నటించబోతున్నారు. "ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి శివాజీ మహారాజ్" పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీని టీ సిరీస్ సంస్థ నిర్మిస్తోంది. 2027 ఆరంభంలో ది ప్రైడ్ ఆఫ్ భారత్ సెట్స్‌పైకి రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు హీరో రిషబ్ శెట్టిని టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ కలిశారు. ఛత్ర పతి శివాజీకి చెందిన వందేళ్ల క్రితం నాటి చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోను టీ సిరీస్ సంస్థ అభిమానులతో పంచుకుంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ రెండు భాగాలుగా తెరకెక్కుతోన్నట్లు ప్రకటించారు. ఈ మూవీకి సందీప్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.



మనసు మార్చుకున్న నయన్



పదేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత శింబు నయనతార కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. శింబుతో గతంలో వల్లభ, ఇదు నమ్మ ఆలు సినిమాలు చేసింది నయనతార. వల్లభ షూటింగ్‌లోనే ఇద్దరు ప్రేమలో పడ్డారు. కానీ మనస్పర్థల కారణంగా విడిపోయారు. విభేదాల కారణంగా ఇన్నాళ్లు శింబుతో సినిమాలు చేయని నయన్ ఇప్పుడు సడెన్‌గా మనసు మార్చు కోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కమర్షియల్ ఎం టర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా శింబు, అతడి ప్రేయసిగా నయనతార కనిపించనున్నట్లు చెబుతున్నారు. డ్యూడ్ ఫేమ్ కీర్తిశ్వరన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డైరెక్టర్ చెప్పిన కథ నచ్చడంతో శింబుతో ఉన్న విభేదాలతో సంబంధం లేకుండా ఈ సినిమాలో నటించడానికి నయ నతార అంగీకరించినట్లు సమాచారం. పదేళ్ల తర్వాత మాజీ ప్రే మికులు కలిసి సినిమా చేయబోతుండటం కోలీవుడ్ వర్గాల్లో ఆస క్తికరంగా మారింది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమా సెట్స్‌పైకి రాబోతుంది.

చిక్కుల్లో బాలీవుడ్ హీరోయిన్

ఇటీవలే కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించింది బాలీవుడ్ హీరోయిన్ సారా అలీఖాన్. ఆలయ గర్భగుడిలో ఆమె పూజలు, అభిషేకం నిర్వహించింది. ముస్లిం అయిన సారా అలీఖాన్ కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. ఆమెపై ఆలిండియా ముస్లిం జమాత్ ఫత్వా జారీ చేసింది. ముస్లిమ్‌లు ఇతర మత ఆచారాల్లో విగ్రహారాధనలో పాల్గొ నడం నిషేధమని, ముస్లిమ్‌లకు ఆమె క్షమాపణలు చెప్పాలని ఆలిండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ షహాబుద్దీన్ రజ్వీ డిమాండ్ చేశారు. ఇంకోసారి ఆలయాలను సందర్శించకూడదని అన్నారు. ఆల్ ఇండియా ఇమామ్ అసోసియేషన్ మాత్రం సారా అలీఖాన్‌కు సపోర్ట్‌గా ని[illegible]లయ సందర్శన తప్పేం కాదని అన్నారు. ప్రతి ఒక్కరికి తమకు [illegible]ను సందర్శించే హక్కు ఉందని అన్నారు.

ఈ వారం ఓటీటీలో రిలీజైన సినిమాలు ఇవే

నెట్‌ఫ్లిక్స్:	సిగ్మా (తమిళ్)
	బత్తా (తమిళ్)
	సబ్ ఇన్స్‌పెక్టర్ యుగంధర్ (తెలుగు)
	అవరాచన్ అండ్ సన్స్ (మలయాళం)
	దిండోరా వెబ్‌సిరీస్ (హిందీ)
	అక్క వెబ్‌సిరీస్ (హిందీ)
	మీతే మై క్యాహై (హిందీ)
	మినిమం వేజ్ (ఇంగ్లీష్)
	డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ (తెలుగు)
అమెజాన్ ప్రైమ్ వీడియో:	కామ్రేడ్ కళ్యాణ్ (తెలుగు)
	మీర్జాపూర్ (హిందీ)
ఈటీవీ విన్ ఓటీటీ:	తెల్లకాగితం (తెలుగు)
జీ5 ఓటీటీ:	రుద్రవనం పీఎస్ వెబ్‌సిరీస్ (తెలుగు)
సోనీలివ్ ఓటీటీ:	ఇమ్మోర్టల్ (తమిళ్)
జియో హాట్ స్టార్ :	లవ్ ఆల్వేస్ (తమిళ్)

aha prime video ZEE5 NETFLIX Disney+ hotstar

సినిమా

ఐదేళ్లు చిన్నవాడితో బుట్టబొమ్మ రొమాన్స్

బాలీవుడ్ సినిమాలో తనకంటే ఐదేళ్లు చిన్నవాడైన యంగ్ హీరోతో బుట్టబొమ్మ పూజా హెగ్డే రొమాన్స్ చే యబోతుంది. సీనియర్ యాక్టర్ సునీల్ శెట్టి తనయుడు అహాన్ శెట్టి హీరోగా సంకీ పేరుతో రొమాంటిక్ యాక్షన్ మూవీ తెరకెక్కుతోంది. 2024లో ఈ మూవీని అనౌన్స్‌చేశారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించబోతున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ మూవీ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. షూటింగ్ కూడా మొదలుపెట్టకపోవడంతో సంకీ సినిమాను మేకర్స్ పక్కనపెట్టారంటూ ప్రచారం జరిగింది. ఆగి పోయిందనుకున్న ఈ మూవీ అనూహ్యంగా సెట్స్‌పైకి వచ్చింది. శుక్రవారం భోపాల్‌లో సంకీ రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. సంకీలో హీరోగా నటిస్తోన్న అహాన్ శెట్టి కంటే పూజా హెగ్డే వయసులో ఐదేళ్లు పెద్దది కావడం గమనార్హం.



కోలీవుడ్ నటి వత్సల రాజగోపాల్ కన్నుమూత

కోలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. తమిళ సీనియర్ నటి వత్సల రాజగోపాల్ (92) శు క్రవారం కన్నుమూసింది. ఇరవై ఏళ్లలో ఆమె 300లకుపైగా సినిమాలు చేసింది. రంగస్థల నటిగా కెరీర్ ప్రారంభించిన ఆమె కోలీవుడ్‌లో కి ఎంట్రీ ఇచ్చి పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తెలుగులో అదుర్స్ సినిమాలో ఎన్టీ ఆర్ బామ్మగా నటించి ప్రేక్షకులను మెప్పించారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.